
# చివరికి... ఎవరికి వారే



పచ్చినీలం నాగసత్యనారాయణ

ఏమయ్యా ప్రకాశరావు ! నీకిదేమైనా మర్యాదగా ఉందా ? అయిదువేలు అప్పు తీసుకుని అయిదు పైసలు కూడా జమ కట్టక పోతే ఎట్లా ? స్నేహితుడివి కదా అని అర్ధ రూపాయి వడ్డీకే యిచ్చానా ! వడ్డీయే వెయ్యి రూపాయిలు దాటిందే ! ఇక ఊరుకోను. ఈ రోజు తాడో పేడో తేలిపోవాలి. అసలు మాట అటుంచి వడ్డీ అయినా యిస్తేనే గాని యిక్కడ్నుంచి కదలను. అంతే..."

"గట్టిగా అరవక లక్ష్మీపతి ! ఇంట్లో కెళ్ళి మాట్లాడుకుందాం. రా"

"ఇంకా మాట్లాడుకునే దేముందయ్యా ? డబ్బు యివ్వకపోతే పోట్లాడానికేవచ్చాను."

"చూడు లక్ష్మీపతి ! మా సంగతి నీకు తెలియం దేముంది ? ఉద్ధరిస్తా రనుకున్న ఇద్దరు కొడుకులు మేమున్నామన్న మాటే మర్చిపోయారు. ఆఖరికి అభిమానం చంపు కొని డబ్బేమైనా సర్దమని అల్లుడికి ఉత్తరం వ్రాద్దామనుకుంటున్నా. కొంతైనా పంపొచ్చు. పంపగానే నీ వడ్డీ తీర్చేస్తాను. ఒక్క వారం రోజులు ఓపికపట్టు లక్ష్మీపతి ఇవి చేతులు కావు"

"వారం వారం అని ఎన్నాళ్ళ నుంచో కన్నీళ్ళు చూపించి తిప్పుతున్నావు. పైగా నీ అల్లుడు నీకు డబ్బుపంపిస్తాడా ? కట్నమే పూర్తిగా యివ్వలేదని మండిపడుతుంటే వాళ్ళు ... ఇదిగో ప్రకాశరావు ! మొహ మాటం లేకుండా చెబుతున్నాను. ఇంకో — అన్నావు. సరే. ఈరోజు లక్ష్మీవారం. మళ్ళా లక్ష్మీవారం నాటికి లక్ష్మిని యీ లక్ష్మీపతి చేతిలో పెట్టకపోయావో మర్యాద దక్కదు. స్నేహితుడివి గదా అని రవ్వంత జాలికూడా చూపించను. డబ్బు డబ్బే .... స్నేహం స్నేహమే. మళ్ళా గుర్తుచేస్తున్నా. లక్ష్మీవారం నాటికి కనీసం వడ్డీ అయినా యివ్వకపోయావో కోరు ద్వారా నా బాకీ మొత్తం కక్కిస్తా. చూసో. ఆ !" కండువా మీద దులిపి విసురుగా వెళ్ళిపోయాడు లక్షల కధిపతి లక్ష్మీపతి.

పైసా కూడా లేని ప్రకాశరావు కాళ్ళీడ్చు కుంటూ ఇంట్లో కొచ్చాడు. మడతకుర్చీలో కూలబడి. అప్పుడే వున్న భార్యతో "అన్న పూర్ణా ! మంచినీళ్ళు పట్రా !" అన్నాడు.

మంచినీళ్ళు తెచ్చి యిచ్చి. "మన కష్టాలు ఎప్పటికి గట్టెక్కుతాయో ? చెట్టంత కొడుకు లున్నారు. కాని ఏం లాభం ? రెక్కలు రాగానే ఎగిరిపోయారు" అంది కళ్ళనీళ్లు తెచ్చుకుంటూ అన్నపూర్ణ.

మంచినీళ్ళు త్రాగి గ్లాసుక్రింద పెట్టాడు. ఎటో శూన్యంలోకి చూస్తూ ఏదో ఆలోచిస్తు న్నాడు కళ్ళవెంట నీరుకారి చెంపలమీదుగా జారిపోయాయి. భర్త కన్నీళ్ళు చూడ్లేకపో యింది.

కన్నీళ్ళు పమిటచెంగుతో తుడుస్తూ "ఎందు కండీ అలా బాధపడతారు? మీరలా బాధ పడుతుంటే నేను భరించలేను. కష్టాలు వచ్చి నప్పుడే మనిషి ధైర్యంగా నిలబడాలని చెప్పే మీరే యిలా కృంగిపోవటం నేను చూడ్లే నండి" అంది తను కృంగిపోతూ.

"అన్నపూర్ణా ! నేను ఓడిపోయాను అన్నపూర్ణా ! బ్రతుకు సమరంలో పూర్తిగా ఓడిపోయాను .... హుఁ .... .... ఈ అప్పు ఎవరికోసం చేశాను ? అయిదు ఎకరాల మాగాణి ఎవరికోసం అమ్మేశాను ? మన బిడ్డలకోసం. వాళ్ళు చదివి మంచి ఉద్యో గాలు సంపాదించి అవసాన దశలో మనల్ని ఆదుకుంటారనేగా తలకు మించిన అప్పు చేశాను, అంత పొలం అమ్మేశాను. హుఁ.. చివరకి మిగిలింది – నాకు నువ్వు – నీకు నేను – మనిద్దరికి కొండంత అండగా యీ యిల్లు. యీ ఇల్లే మనకింతకూడు పెడ్తుంది. ఇదే లేకపోతే యీ వయసులో మన బ్రతుకు లెలా ఉండేయో ?!" పిచ్చిగా నవ్వాడు ప్రకాశరావు.

"మనల్ని విడిచి ఉద్యోగరీత్యా దూరంగా వెళ్ళారేగాని మమత లెక్కడికి పోతాయండీ. ఏమండి ! మీ రొక్కసారి ఇద్దరి దగ్గరకు వెళ్ళి మన పరిస్థితి చెప్పండి. కన్న కొడు

శుభకార్యములకు
మీరుకోరిన అన్నిరకముల బట్టలు
సరికొత్త డిజైన్లలో సరసమైన ధరలకు లభించును.
మా 'న్యూక్లాత్ షోరూమ్'కు దయచేయండి.
చల్లాబులి శివయ్య అండ్ కో,
భీమవరం (A.P.) ఫోన్: 227.

డులు ఆ మాత్రం అర్థం చేసుకొని ఆదుకో లేక పోతాడా!" అన్నది అన్నపూర్ణ.

"పిచ్చి అన్నపూర్ణా! అదంతా నీ భ్రమ. పెదవాడి కొచ్చే జీతం వాడి సంసారానికే సరిపోదు. అందుకే వాడు మూడు సంవత్స రాలనుండి యిక్కడికి రావడమే మానేశాడు. ఇక చిన్నవాడు - వాడికి భార్య, హోదా తప్ప బరువు బాధ్యతలు అక్కర్లేదు. వీళ్ళే మనల్ని ఆదుకునేది."

"మరి ఎలాగండి యీ అప్పు తీరేది?"

"అదేనే నేనూ ఆలోచించేది. లక్ష్మీపతి అయినా ఎన్నాళ్ళు ఆదుకుంటాడు .... అల్లుడికి ఉత్తరం రాసినా పంపిస్తాడని ఆశ కూడా లేదు. ఇప్పుడేం చెయ్యాలో అర్థంకావటం లేదు" అతని మనసులో తిరిగే సుడులు తాకిడికి తట్టుకో లేక తలను చేత్తో పట్టుకుని వెనక్కి వాలాడు.

"ఏమండి! నా మాటవినండి! ఒక్కసారి అబ్బాయిల వద్దకు వెళ్ళి అడిగిచూడండి. కొద్దో గొప్పో యిస్తారనే అత్మ చెబుతుంది. ప్రయత్నించి చూడండి. ఆపైన అన్నింటికి ఆ భగవంతుడే ఉన్నాడు."

"సరే, నీ యిష్ట ప్రకారమే వెళ్తాను. ప్రయత్నించి చూస్తాను. ఫలించకపోతే భవిష్యత్ ఎలా గడవాలని భగవంతుడు నిర్ణయించాడో? అలాగే గడుస్తుంది. రేపే వెళ్తాను. నీదగ్గర డబ్బు లేమైనా ఉన్నాయా?"

"మొన్నటితోనే మనకొచ్చిన అద్దెడబ్బు లయిపోయాయి. ఇంక నా దగ్గర ఎక్కడుంటాయండి?"

"హుఁ.... ఛార్జీలకూడా డబ్బుల్లేని ఖరి స్థితిఏర్పడింది ఈఁ....సరేలే,ఎక్కడన్నా ఇర వయ్యో, పాతికో, అప్పుచేసితీసుకు వెళ్తాను. పద. కొస్త అన్నం పెట్టు ఆకలేస్తుంది" అంటూ లేవబోయాడు.

అన్నపూర్ణకు ఒక్కసారి దుఃఖం పెల్లుబికింది.

"ఈ పూట వంట చెయ్యలేదండి. గిద్దెడు బియ్యం కూడా ఎక్కడా అప్పు పుట్ట లేదు" అంది ఏడుస్తూ.

భార్య కన్నీళ్ళుతుడుస్తూ "ఏడుస్తావెందుకే పిచ్చిదానా! మన కలవాటేగా నెల చివర్లో పస్తులుండడం. అద్దె డబ్బులొచ్చేవరకు మంచినీళ్ళే మన ఆకలితీరుస్తుంది. ఇంకో గ్లాసుడు మంచినీళ్ళు పట్టా"

మంచి నీళ్ళు తెచ్చి భర్తకిచ్చింది. తనో రెండు గ్లాసులు మంచినీళ్ళతో కడుపు నింపు కుంది.

"ఏమండి! మిమ్మల్నొక్క మాట అడుగుతాను అంగీకరిస్తారా?"

"అడుగా"

"నేను ఇంట్లో ఊరికే కూర్చునేబదులు .... మనింట్లో ఉన్న మాణిక్యమ్మ గారు పని చెప్తానన్నారు... వారింట్లో...."

"అన్నపూర్ణా!" బాధగా అరిచాడు 'నేనింకా చావలేదు అన్నపూర్ణా".

"అయ్యయ్యో! అంతమాటనకండి."

"లేకపోతే నీ చేత పాచిపని చేయిస్తానని ఎలా అనుకున్నావు? అన్నపూర్ణా యింకెప్పుడూ ఆ మాటనొద్దు.మన పెళ్ళయ్యి నలభై ఏళ్ళయింది. ఈ నలభై ఏళ్ళలో కనీసం కాసు గొలుసైనా చేయించ లేని అసమర్థుడ్ని. ఇంకా నీ చేత పాచిపని చేయించి పాపాన్ని మూటగట్టుకో మంటావా! అన్నపూర్ణా!" ఏడుస్తున్న భర్తను చూసే సరికి అన్నపూర్ణ గుండె పగిలి పోయింది.

"పాపిష్టిదాన్ని. నన్ను క్షమించండి.

## వత్సరోత్సాహం

### 5. ప్రజోత్పత్తి

—నాగభైరవ కోటేశ్వరరావు

దేవుడా
ప్రజోత్పత్తి వద్దు వద్దనే మావాళ్ళు
ప్రచారాల రాగాల కీచురాళ్ళు
ప్రజోత్పత్తి ఆపకు
వాళ్ళ ప్రార్థనకు దయచూపకు

స్వార్థం స్పర్ధలు ఎరగని వాళ్ళను
త్యాగం రాగం ఎరిగిన వాళ్ళను
పదవుల పెదవులు కోరని వాళ్ళను
చదువుల సంపద కోరేవాళ్ళను

అలాటి ప్రజల్ని ఉత్పత్తిచేయి
ఒకడైనా చాలు ఎందుకు వేయి?

యింకెప్పుడూ ఆ ఊసెత్తను" భర్త కన్నీటిని తుడుస్తూ అంది.

* * *

తాతయ్య వచ్చాడు. తాతయ్య వచ్చాడు. అంటూ నలుగురు పిల్లలు ప్రకాశరావుని చుట్టు ముట్టారు. ఒక్క పిల్ల మాత్రం దూరంగా నిల్చొని ఎవరా యీ మనిషి? అన్నట్టు చూస్తుంది.

"అలా చూస్తావేమే? మన తాతయ్య అంటె మన నాన్నకి నాన్న అన్నాడు పెద్ద కుర్రాడు.

రామానికి నలుగురు పిల్లలుండటం ప్రకాశరావుకి తెల్సు. ఈ మూడేళ్ళలో ఒక ఆడ పిల్ల పుట్టిందన్న సంగతి తెలియదు. కనీసం ఆడ పిల్ల పుట్టిందని ఉత్తరం కూడా రాయలేదు. ఇంత మంది సంతానంతో ఈ సంసారాన్ని ఎలా యీదుతున్నాడో! అయిదుగురిలో ఎవ్వరికి ఒంటి మీద సరియైన బట్టల్లేవు.

వంటింట్లోంచి పెద్దకోడలు సీతవచ్చింది. సీత చంకలో సంవత్సరం ఆడపిల్ల. రవిక మీద మాసిక కనబడకూడదనో, లేక మావ గారి మీదుండే గౌరవం వల్లనో పవిట నిండుగా కప్పుకుంది. కట్టుకున్న చీరె కూడా రెండు మూడుచోట్ల అతుకులే.

"రండి మావయ్యగారూ! కాళ్ళు కడుక్కుందురుగాని." కాళ్ళకు నీళ్ళిచ్చింది.

"అత్తయ్యగారు బాగున్నారా?" అని అడిగింది.

"బాగానే వుందమ్మా!" అంటూ నిట్టూర్చాడు.

సీత చంకలో పిల్ల తాతయ్యవద్దకు వెళ్తానని చెయ్యిచాపింది. ప్రకాశరావు ఎత్తుకుని ముద్దు పెట్టుకున్నాడు. మీసాలు గుచ్చుకున్నాయేమో కిల కిలా నవ్వి తాతయ్య మీసాల్ని పట్టుకుంది. సీత నవ్వుకుంటూ వంటింట్లోకి వెళ్ళింది.

ప్రకాశరావు ముందు గదిలోకి వచ్చి మడతకుర్చీలో కూర్చున్నాడు. పిల్లలందరూ చుట్టూ మూగారు.

"తాతయ్యా! మాకేం తెచ్చావు తాతయ్యా?" రెండోవాడు అడిగాడు.

"నీ సంచిలో వెతికాం. చిరిగిన చొక్కా ఒకటుంది. అంతే. మరి మాకేం తేలేదేం తాతయ్యా!" మూడోపిల్ల అడిగింది.

నిజంగా ప్రకాశరావుకి చచ్చిపోదామనిపించింది. ఇంతమంది పిల్లలున్నారే! ఏమైనా మిఠాయి తీసుకురావల్సింది. కాని ఎక్కడ్నుంచి తెస్తాడు? ఒకళ్ళ దగ్గర అప్పుగా తీసుకుంది ఇరవై రూపాయలు. ఛార్జీలకు అవి సరిగ్గా సరిపోతాయేమో! అయినా కనీసం చాక్లెట్లయినా తీసుకు రావల్సింది. ప్రకాశరావుకి కళ్ళు చెమ్మగిల్లినయి. కన్నీళ్ళు కనపడకుండా గబ గబా కళ్ళు తుడుచుకొని, "తెస్తాను బాబు! ఇప్పుడే బజారుకు వెళ్ళి, అందరికీ మిఠాయిలు పట్టుకొస్తాను. ఆఁ... నీ కేం కావాలి బాబు?" అడిగాడు రెండోవాడ్ని.

"నాకు జిలేబి తినాలని ఎన్నాళ్ళనుంచో ఉంది తాతయ్యా! నాన్నని అడిగితే విసుక్కుంటాడు. లేదు. కదూ" అన్నాడు ప్రక్కనున్న చెల్లితో.

"ఆఁ అవును నాన్న మంచోడు కాదు. తాతయ్యే మంచోడు పదు. తాతయ్యా." అంది నాలో పిల్ల.

"తాతయ్యా! మరె. మరే నాకూ మిఠాయి పట్టుకులావూ?" అయిదో పిల్ల ముద్దుగా అడిగింది.

"తాతయ్యా! మిఠాయికొట్టు యీ పక్క-

సంచిలో ఉంది తీసుకువెళ్లాను పద తాతయ్యా" అంటూ రెండో కుర్రవాడు తాతయ్య చెయ్యి పుచ్చుకున్నాడు. "నేను వస్తానంటె - నేనూ వస్తానని అందరూ బయల్దేరారు.

"నువ్వూ వస్తావా చిట్టితల్లి" అడిగాడు ఎత్తుకున్న చంటిపిల్లను. తలాడించింది. నవ్వి ముద్దు పెట్టుకున్నాడు.

అందరూ తాతయ్య చెయ్యి నేను పట్టుకుంటానంటె, నేను పట్టుకుంటానంటూ" దెబ్బలాడుకుంటున్నారు.

"అందరూ నా చెయ్యి పట్టుకోండర్రా. దెబ్బలాడుకోకండి" అన్నాడు. తాతయ్య చేతిని అందరూ పట్టుకొని బయల్దేరారు. వాళ్లు కోరిన మిఠాయిలు అందరికీ యిప్పించాడు.

అటువైపుగ యింటికి వెళ్తున్న రామం మిఠాయికొట్టు దగ్గరున్న తన పిల్లల్ని చూసాడు. వాళ్ళ మధ్యలో ఉన్న తన తండ్రినిచూసి ఆనందం, ఆశ్చర్యం కల్గాయి.

"నాన్నా" అంటూ దగ్గరకొచ్చాడు.

రామాన్ని చూడగానే పిల్లలందరూ భయపడి తాతయ్య వెనక్కి వెళ్ళి మిఠాయి తినసాగారు.

ప్రకాశరావుకి కొడుకుని చూడగానే కళ్ళు చెమ్మగిల్లాయి ఆనందంతో "రామం" అంటూ ఆప్యాయంగా భుజంమీద చెయ్యివేసి నిమిరాడు.

"నాన్న యిలా చిక్కిపోయావేం నాన్నా? అమ్మ ఎలా ఉంది? అమ్మను తీసుకు రాలేదేం?"

"నాకేంరా! నిక్షేపంలా ఉన్నాను. మీ అమ్మ కూడా బాగానే ఉంది కాని నువ్వే మిత్రా యిలా అయిపోయావు! బొద్దుగా, జబర్దస్తీగా ఉండేవాడివి. యిలా చిక్కిపోయావేం? మూడు సంవత్సరాల నుండి ఒక్కసారి కూడా రాలేదేంరా? మీ అమ్మ నిన్ను తలవని రోజు లేదు" — నడుస్తూ మాట్లాడుకుంటున్నారు. పిల్లలు తాతయ్య ప్రక్కనే నడుస్తున్నారు.

"అమ్మను, నిన్ను చూడాలని ఎప్పట్నుంచో అనుకుంటుండేవాణ్ణి....కాని...." .. రామూ కళ్ళల్లో నీళ్ళు గమనించాడు ప్రకాశరావు.

బాధ పడకు బాబు! మనస్సుల్లో మమత ఉండాలే గాని మనిషి ఎంత దూరంలో ఉంటే మాత్రమేమిటి? నీ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోలేనంత అవివేకిని కాను బాబు.... అప్పుడు గాని అమ్మాయికి ఆపరేషన్ చేయించలేదా?!" అని అడిగాడు.

తండ్రి చేతుల్లో నుండి తన దగ్గర కొస్తానని చేతులు చాపుతున్న చంటిదాన్ని ఎత్తుకుంటూ "లేదు నాన్నా! దాని కవసరమైనంత రక్తం లేదు. నేనే చేయింపిస్తుందామనుకుంటున్నాను. .... అదేమిటో ఇంతవరకు నిర్లక్ష్యమయిపోయింది."

అంతలో ఒక లావాంటి వ్యక్తి రామాన్ని నిలేశాడు "ఏమయ్యా! రామం? నీ కిదేమైనా మర్యాదగా ఉందా? ఇప్పటికి మూడు నెలల అద్దె యివ్వాలి. ఈ నెల కూడా వెళ్ళిపోతుంది. ఏదో పిల్లలు గల వాడివని యిన్నాళ్ళు ఊరుకుంటుంటె నెలలు పెంచేస్తున్నావు... ఏమండి! మీరు చెప్పండి! అద్దెయివ్వకుండా యింట్లో ఉండటం మర్యాదస్తులు చెయ్యవల్సిన పనేనా - అని?.... హాఁ వాళ్ళ బాబు కట్టించిన యిల్లులా కులుకుదామనుకుంటున్నాడు.

"కృష్ణమూర్తిగారూ! మాటలు మీరకండి. మర్యాదగా మాట్లాడండి."

"ఏమిటయ్యా నీకు మర్యాద! ఏ నెల అద్దె ఆ నెల నా ముఖాన పడెయ్. అప్పుడే నీకు మర్యాద"

"ఫస్టు తారీఖు రానివ్వండి, అలాగే పడేస్తాను".

"ఆఁ నాలుగు నెలలనుంచి యిదే మాటంటున్నావు... సరే.... పెద్దమనిషి ఎదురుగ చెబుతున్నావు. యిన్నాళ్ళు ఆగిన వాణ్ణి అయిదు రోజులు ఆగలేను....సరే...కానియ్ యిచ్చావో, సరేసరి. లేదా అద్దె బకాయిలు నీ సామాన్లు జప్తు చేయించుకొని బయటికి గెంటిస్తా. ఈ కృష్ణమూర్తి అంటె ఏమను కున్నావో ఆఁ...." చేతి కర్ర నేలమీద గట్టిగ కొట్టి మీసం మెలేస్తూ గబగబ వెళ్ళిపోయాడు.

తండ్రీ కొడుకులు మౌనంగా తలలొంచుకుని నడుస్తున్నారు.

"నీవే యిన్ని బాధల్లో ఉన్నావే! పిచ్చి ఏ ముఖం పెట్టుకొని అడుగుతాను అప్పు తీర్చమని. ఛ! పిచ్చి అడగను. అడిగి మరింత బాధ పెట్టలేను."

ఆ రాత్రి తాతయ్య ప్రక్కనే కూర్చుని సరదాగా కబుర్లు చెప్పుకుంటు భోం చేసారు పిల్లలు. భోజనాలయాక కథ చెప్పుతున్నారు. కథ వింటూనే నిద్రపోయారు. కాని ప్రకాశ రావుకి నిద్ర పట్టడంలేదు ప్రక్క గదిలోంచి రామం, సీత మాటలు చిన్నగ వినబడుతున్నాయి.

"ఎన్నాళ్ళిలా నస్తులుంటావు. అసలే నీ ఆరోగ్యం బాగోలేదు. యింకో షావుకారు దగ్గర ఎక్కడైనా అప్పు తీసుకురాకపోయావా?"

"యిప్పటికి వాళ్ళకి, ఆదుకోళ్ళు దాకా బియ్యం యివ్వాలి. యింకెవ్వరిస్తారండి."

"యింకా అయిదు రోజులేగా. పైగా నాన్నొచ్చారు. బాగోదు. ఎక్కడైనా చూస్తా."

"నా కింక ఎవ్వరూ యివ్వరండి. అందరూ విసుక్కుంటున్నారు. మీరే ఎక్కడైనా చూడండి."

"ఊఁ.... సరేలే.... ఎక్కడో చోట తంటాలు పడతా....సీతా! చూశావా! నాన్న ఎలా అయిపోయాడో! మా కోసం ఉన్న పొలం కాస్త అమ్మేసి చలకు పెంచిన అప్పులు చేసాడు. కాని చివరికి ఆయన్ని ఆదుకో లేక పోయాము. రవు బాగానే సంపాదిస్తున్నాడు. కాని వాడికి పెళ్ళాం తప్ప ప్రపంచంలో పని లేదు. ఆ అప్పు ఆయనెలా తీరుస్తాడో! ఏమిటో! పెద్ద కొడుకు తండ్రిని ఆదుకోలేని తనయులమయ్యాము." రామం గొంతు గాద్గదికంగా విన్పించింది.

"పాపం! అత్తగారెలా ఉన్నారో! ఓ సారి వెళ్ళి చూసొస్తామండి."

"మనం వెళ్ళాలంటే కనీసం నలభై రూపాయలయినా కావాలి. నా కొచ్చే జీతం మనకి ఇరవై రోజులు సరిపోదు. ఎలా నువ్వు బతుకుతున్నావో. నాన్న ముఖంలో ఓ సారి చూసినప్పుడు ఎంత బాధ కలిగిందో... అంత కంటె ఏం చెయలేను.... అప్పుడు నా మధ్యాహ్నం బాకీ వాడొచ్చి అడగాడు. ఏమన్నారు?"

"వచ్చే నెలలో వడ్డీ అయినా యివ్వక పోతే నోటీసు యిస్తానని బెదిరించి వెళ్ళాడు"

"ఊఁ...." నాన్నని నిట్టూర్పు. "సీత ...కాకుండా ఎలాగైనా వంద రూపాయలు ....అయినా యివ్వలేను. అయినా ...కు బాకీ ...ఇది ...నాలుగువందల రూపాయలు యివ్వాలి.... ఏమిటో .... ఆలోచిస్తుంటె నాకు పిచ్చెక్కిపోతుంది. ఆఖరికి కన్న బిడ్డలకి రొట్టె ముక్కయినా పెట్టలేని అసమర్థుణ్ణి. ... కడుపు నింపలేని కసాయివాణ్ణి. అప్పు తీర్చలేని తండ్రి .... కొడుకుని."

"ఎందుకండి అంత మాట అంటారు.

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధవైద్యం



హస్త ప్రయోగం అవలంబించి చిన్న వయస్సులో వీర్య నష్టం, నపుంసకత్వము, ఉబ్బసం, దగ్గు, మూర్ఛ, చర్మవ్యాధులు, కడుపునొప్పి, వగైరా... పోస్టుద్వారా చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర, టి. బి. రోడ్, పోస్ట్ నెం. 551, తెనాలి.

బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

SUVARNA

ఊరికే ఆలోచిస్తూ ఆరోగ్యం పాడుచేసుకోక పడుకోండి"

రామం కుటుంబం పరిస్థితి అవగాహన చేసుకుంటుంటే ప్రకాశరావుకి హృదయం బరువెక్కింది. "చిన్న వయస్సులోనే వాడికెంత పెద్ద సమస్యలేర్పడ్డాయి. అవును మరి సామాన్యుడి జీవితమంతా సమస్యలతోనే ముడిపడి ఉంటుంది. ఆ ముడులను నేర్పుగా తియాలంటే కష్టమే మరి"

ఇల్లు గల వాళ్ళింట్లో గోడ గడియారం ఒంటిగంట కొట్టింది. ప్రకాశరావుకి నిద్ర రావడంలేదు. అతని మస్తిష్కంలో ఎన్నో విషయాలు తిరుగుతున్నాయి. అలా ఎప్పటికి నిద్రా దేవి కరుణించిందో తనకీ తెలియదు.

* * *

"తాతయ్యా ఈసారి వచ్చేటప్పుడు నానమ్మను కూడా తీసుకురా" అన్నారు పిల్లలు.

"తప్పకుండా తీసుకొస్తానర్రా...వస్తారా రామం"

రామం కళ్ళల్లో నీరు గిర్రున తిరిగింది.

బాధ పడకురా రామం. అప్పుడప్పుడు వస్తుంటానుగా. అమ్మా సీతా! వెళ్ళొస్తానమ్మా!"

"అత్తగార్ని అడిగానని చెప్పండి"

"అలాగే నమ్మా"

బస్సు స్టాండింగ్ వరకు వచ్చాడు రామం. బస్సు కదలడానికి సిద్ధంగా వుంది.

"తమ్ముడిన్ని అడిగానని చెప్పునాన్నా! ఈసారి వచ్చేటప్పుడు అమ్మను తప్పకుండా తీసుకురా." అన్నాడు బస్సు ఎక్కుతున్న తండ్రితో.

"అలాగే బాబూ!"

బస్సు కదిలింది.

రామం కళ్ళల్లో నీరు కదిలింది. చెయ్యి ఊపుతూ తండ్రికి వీడ్కోలు యిచ్చాడు రామం.

* * *

"బాబూ! రఘునాధరావు యీ యింట్లోనే అద్దెకుండాలి. ఇప్పు డెక్కడుంటున్నాడో మీకు తెల్సా?" ఆ యింట్లో యింకెవ్వరో అద్దెకున్నారు. వాళ్ళను అడిగాడు ప్రకాశరావు.

"రఘునాధరావు అంటే .... జె. యి. గారేనా?"

జె. యి. అంటే ప్రకాశరావుకి అర్థం కాలేదు. చదువుకున్నాడా. ఏమన్నానా? చిన్నప్పట్నుండి వ్యవసాయమే తప్ప. ఏదో తెలుగు ముక్కలైతే అర్థం చేసుకోగలడు.

"జె. యి. అంటే ఏమిటో నాకు తెలియదు గాని ఇంజనీరుపని బాబూ!"

"అదేలేవయ్యా...ఆయనకు అద్దెయింట్లో ఉండాల్సిన ఖర్మేంపట్టింది. 'బా....గా' సంపాదించాడు. పెద్ద మేడ కట్టించాడు. ఇదిగో ఈ సందు తిన్నగా వెళ్ళిపో. చివర కొత్తగా కట్టిన పెద్ద మేడ వుంటుంది. అదే." అని చెప్పి లోనికిపోయాడు.

ప్రకాశరావు నడుస్తున్నాడు. 'బా .... గా' అనే పదంతనకుబాధేకల్గించినా ఏదో తెలియని ఆనందం ఆ బాధను పక్కకు నెట్టివేసింది.

రఘూని ఇంజనీరు చదివించటానికే తను చాల శ్రమ పడ్డాడు. రఘు చదువుకే చాలా డబ్బు మంచినీళ్ళలా ఖర్చయిపోయింది. చివరికి తన శ్రమ ఫలించి, ఆశలు చిగురించి రఘు ఇంజనీరు అయ్యాడు. ఎన్నో సంబంధాలు వేలకువేలు యిస్తామంటూ తిరిగారు. అన్నింటిని కాదని తన మనసుకు నచ్చిన అమ్మాయిని పెళ్ళి చేసుకొని ఆశీస్సులు కోసం వచ్చాడు. ఇక తను చేసేదేముంది? మనసారా దీవించి పంపించాడు. మొదటి రెండు మూడు నెలలు జీతంలో సగం ఇంటికి పంపేవాడు. క్రమేపి పంపటం మానేసాడు.

ఒకరోజు కొడుకును, కోడల్ని చూసుకోవటానికి తను, అన్నపూర్ణ యీ ఊరొచ్చారు. అప్పటికి రఘుకి సంవత్సరం మగపిల్లవాడు. ఈ అయిదేళ్ళలో వాడెంత వాడయ్యాడో? వాడి పేరుకూడా సరిగ్గా గుర్తుకు రావటం లేదు. ఏదో కొత్తరకం పేరులా ఉంటుంది. రఘు ఎలా ఉన్నాడో? తనను చూడగానే ఎంత పొంగిపోతాడో? కోడలు ఎంత సంబరపడి పోతుందో? పూర్వం గడుసుతనం పోయే ఉంటుంది. రఘు కొడుకు తాతయ్యా తాతయ్యా అంటూ తన చుట్టు తిరుగుతుంటె తన మనస్సు ఆకాశంలోకి తేలిపోతుంది. అప్పు విషయం రఘూకి చెబితే .... ప్రకాశరావుకి మనసులో ఆశ చిగురించింది.

దూరంగా రెండంతస్తుల పెద్దమేడకనబడుతూంది. చాలఅందంగ ఆధునికంగా కట్టారు. పడిగ అడుగులువేసి మేడను చేరుకున్నాడు. గేటు తెరచి లోనికి అడుగు పెటబోయాడు. అంతలో గొలుసుతో కట్టేసివున్న ఆల్సేషియన్ కుక్క భూమని గుండె అదిరేలా అరిచింది. ప్రకాశరావు ఉలిక్కిపడ్డాడు. ఒక నౌకరు బయట కొచ్చాడు.

"బాబూ! రఘు ఉన్నాడా?" అడిగాడు నౌకర్ని.

"డా!! ఏవయ్యోయ్. జె. యి గార్ని 'డా' అంటావా? హుం... ముసలోడివి కాబట్టి సరిపోయావు. యింతకీ యిక్కడ నీకేం పని?"

"రఘు నా కొడుకు బాబూ!" గర్వంగా, ఆనందంగా చెప్పాడు.

నౌకరు పగలబడి నవ్వాడు.

"పిచ్చాసుపత్రినుంచి పారిపోయివచ్చావా నాయనా! నీ అవతారం చూసి అప్పుడే అనుకున్నాలే. యింకెవ్వరుతోను ఆ మాట చెప్పక నవ్వుతారు. పో .... బయిటికిపో .... లేకపోతే జెయిగారు ఈ అవతారం కొడుకంటా" విసుక్కుంటూ లోపలికి వెళ్ళిపోయాడు.

ప్రకాశరావు మనస్సు చివుక్కుమంది. గాఢంగా నిట్టూర్చాడు. కళ్ళల్లో తిరిగిన నీటిని కండువాతో అద్దుకున్నాడు.

అంతలో బంతిని ఎగరవేసుకుంటూ ఆరు సంవత్సరాల కుర్రవాడు బయటికి వచ్చాడు. ప్రకాశరావు ఆ కుర్రాడ్ని చూడగానే కళ్ళలో కాంతికిరణం మెరిసింది. తన మనుమడే. ఎంత పెద్ద వాడయ్యాడు.

"ఎవ్వరు తాతా నువు?"

తాత - ఎంత ముద్దుగా, అప్యాయంగా

(మిగతా 31వ పేజీలో)

## ఎందుకు జీవిస్తున్నాం??

-ఎ. జ్ఞానేశ్వరరావు

ఎందుకు జీవిస్తున్నాం మనం
ఏమి చెయ్యటానికి?
ఎక్కడికి పయనిస్తున్నాం మనం
ఏమి చూడటానికి?
అసలు ఎక్కడనుంచి ఎప్పుడు
వచ్చాం మనం
ఎలా, ఏవిధంగా?
ఇక్కడ జీవితవలయంలో
ఇరుక్కుపోయాం
ఇలా, ఈ విధంగా!
ఈ విశాల విశ్వంలోని జీవకోటిలో
మానవస్థానం ఏమిటి?
క్రొత్తవిషయాలు కనుగొంటూ
బ్రతకటమా?
మరి యుక్తాయుక్త విచక్షణాజ్ఞానంలేని
జంతువుల మాటేమిటి?
నిద్రా భోజనాలు సమకూర్చుకుంటూ
జీవించటమేనా?
క్రొత్తవిషయాలు కనుగొన్న మనిషి
తాను సాధించేదేమిటి, చావుతప్పదే?!
చస్తే మరోజన్మ ఉందనుకుంటే
మాత్రం
మిగిలిందేమిటి, మళ్ళీ అంతేగా!!
అయితే మనకీ మూగజీవులకీ
భేదంలేదా?
ఎందుకీ మానవజన్మ?
ఎందుకు జీవిస్తున్నాం మనం??
ఏమి చెయ్యటానికి???

# చివరికి - ఎవరికివారే

[12వ పేజీ తరువాయి]

పలకరిస్తున్నాడు. ప్రకాశరావు కళ్ళు ఆనందంతో చెమ్మగిల్లినయి. నేలమీద కూర్చున్నాడు.

"యింకోసారి "తాతా" అని పిలువ్ బాబూ!" అన్నాడు ఆ కుర్రాడ్ని దగ్గరకు తీసుకుంటూ.

"ఒక్కసారేమిటి? బోలెడన్నిసార్లు పిలుస్తా. పిలవనా?"

"పిలువ్ బాబు!"

"తాత...తాత....తాత....తాత...."

"బాబూ...." సంతోషాన్ని అపుకోలేక బుల్లి బుగ్గల మీద పదే, పదే ముద్దు పెట్టుకున్నాడు. బాబు కిలకిలా నవ్వాడు.

"నీ మీసం, గెడ్డం గుచ్చుకుంటుంది తాతా!" అంటూ మిసాన్ని పట్టుకుని మెలేసాడు.

ప్రకాశరావు నవ్వుతూ "నీ పేరేమిటి బాబూ?" అని అడిగాడు.

"నా పేరు ప్రేమ్. మరి నీ పేరు?"

"తాత."

"బలె! బలె! తాత పేరు తాతే" అంటూ చప్పట్లు కొట్టాడు.

ప్రకాశరావు నవ్వుతూ ఆప్యాయంగా బాబుని హృదయానికి హత్తుకున్నాడు.

"తాతా! మొన్నొకసారే మా అమ్మ లేదూ. అంటే మమ్మీ. మా మమ్మీకి డాడీ ఉంటాడుగ. అంటె నాకు తాత. ఆయనొచ్చాడు. యింత లావు, యింత పొడుగు ఉన్నాడు. నన్నసలు ముద్దు పెట్టుకోలేదు. ముద్దు పెట్టుకుంటె తనకోటు నలిగిపోద్దంట. నాకు బలే కోపం వచ్చిందిలే. కాని మరి నేను చిన్నోడ్నిగ. ఏం చెయ్యలేనుగ."

విన్నకొలది వినాలనిపించే చిలుక పలుకులు. కొడుకులతో, మనుమలతో హాయిగా కాలక్షేపం చేసే భాగ్యానికి తను నోచుకోలేదు.

"తాతా?"

"ఎమిటి బాబు?"

"చినిగిపోయిన చొక్కా వేసుకున్నావేం? మీ అమ్మ మంచి చొక్కా వెయ్యలేదా నీకు?"

"లేదు బాబు. నీ చొక్కా యిస్తావా?"

"నా చొక్కా నీకు చాల్దుగా." అని కిలకిలా నవ్వాడు.

ఒక చిన్న కారు రయ్‌మని వచ్చి గేటు దగ్గరాగింది.

"అదిగో డాడీ, మమ్మీ వచ్చారూ" తాత వళ్ళోనుండి లేచి కారు దగ్గరకు పరుగెత్తాడు.

కారులో నుండి సూటు వేసుకున్న ఒక వ్యక్తి దిగాడు. ప్రకాశరావు కళ్ళల్లో వేయి దీపాలు వెలిగాయి. రఘు, తన రఘు వింతగా మారి పోయాడు. ఆ ఠీవి, దర్జా, అచ్చం తనూహించుకున్న ఇంజనీరులా ఉన్నాడు.

"రఘూ!...." అని పిలువబోయేంతలో బూట్లు టక టక లాడించుకుంటు ప్రకాశరావు ముందు నుండి లోనికి వెళ్ళిపోయాడు. ప్రకాశరావు తెరిచిన నోరు తెరిచినట్లే ఉండిపోయింది.

కార్లో నుండి రఘుభార్య ఠీవిగా బయటకు వచ్చింది. ఖరీదైన పట్టుచీరె కట్టింది. చేతిలో హేండ్‌బాగ్, కాళ్ళకు హైహీల్స్" కళ్ళకు కూలింగ్లాసు. నిలువెల్లా డాబు, దర్పంవ్యక్తం అవుతుంది. కూలింగ్లాసు తీసి పరీక్షగా ప్రకాశరావు వంక చూచింది.

"మమ్మీ! ఈ తాత చాలా...."

"నోర్ముయ్!... లోపలికి పోముందు. ఊఁ.... పో" కళ్ళెర్ర చేసింది. ప్రేమ్ భయంగా నెమ్మదిగా తాతవంక చూసుకుంటూ లోపలికి వెళ్ళిపోయాడు.

"అమ్మా లీలా! నన్ను గుర్తు పట్టలేదా అమ్మా!.... నేను...."

"రాములూ! బరై రాములూ!" గట్టిగా అరిచింది.

"అమ్మా! పిల్చారా!" నౌఖరు వచ్చి చేతులు గట్టుకొని నిల్చొన్నాడు.

"ఎరా ఈడియట్! భిక్షగాళ్ళను లోనికి రానివ్వద్దని ఎన్ని చెప్పాను. బుద్ధి లేదూ. ఇదిగో ఈ రూపాయి తీసుకుని పొమ్మను" రూపాయి నోటు విసురుగ క్రింద పారేసి గబగబా వెళ్ళిపోయింది.

ప్రకాశరావు గుండెల మీద సమ్మెటతో బాదినట్లనిపించింది. అతని హృదయం సహస్ర వ్రక్కలయి పోయింది. భిక్షగాడు. తను భిక్షగాడు. అవును నిజంగా భిక్షగాడే. అప్పు తీర్చమని యాచించటానికి వచ్చిన తను నిజంగా భిక్షగాడే." పిచ్చిగా నవ్వుకున్నాడు. నవ్వుతున్న ప్రకాశరావుని చూచి, "ఎయ్ పిచ్చి ముసలోడా! యిందాకే పొమ్మని చెప్పానా? నాకు తిట్లు తెప్పించావు. అమ్మగారు దయగలవారు కాబట్టి ఈ రూపాయన్నా యిచ్చారు. ఇదిగో రూపాయి తీసుకొని బయటికి పో....పో...." రూపాయి చేతిలోపెట్టి బయిటికి ఒక్క తోపు తోసాడు. ప్రకాశరావు తల గేటుకి కొట్టుకుంది. రక్తం బయటికి చిమ్మింది, క్రిందపడిన రూపాయి నోటు మిద తల నుండి వచ్చే రక్తపుబొట్లు పడుతున్నాయి.

రక్తాన్ని ధారపోసి చదువులు చెప్పించి యింతవాడ్ని చేసిన తన కొడుకు యింటి ముందే అపమానింప బడ్డాడు. డబ్బు, హోదా ఎంతటి మనిషినైన కళ్ళకు పొరలను తెప్పిస్తాయి, బీదల రక్తపు బొట్టులతో సంపాదించిన యీ డబ్బు శాశ్వతం కాదు, మమతలు, సమతలు శాశ్వతాలు. అది గుర్తించలేని అంధకారంలో ఉన్నాడు యీ కాలపు మనిషి.

ప్రకాశరావు నెమ్మదిగా లేచాడు. కండువాతో నుదుటిని అద్దుకున్నాడు. కండువా అంతా ఎర్రగా అయ్యింది. అంతగా అవమానింప బడ్డా అతని కళ్ళల్లో ఏదో తృప్తి వ్యక్తం అవుతుంది. కొడుకు, కోడలు సుఖంగా ఉన్నారు. అదే అతని తృప్తి. దాన్ని తృప్తి అనే దానికన్న కన్నతండ్రి కడుపు తీపి అంటె బాగుంటుందేమో! అయిదు నిమిషాల క్రితం అతనిలో చిగురించిన ఆశ పువ్వులు పూసి కాయలు కాస్తాయనుకున్నాడు. కాని చిగురుగానే ఎండి రాలిపోయింది.

అడుగులో అడుగు లేసుకుంటూ వెళ్ళిపోతున్న ప్రకాశరావుని చూచి రక్తశిక్తమైన రూపాయినోటు పగలబడి నవ్వింది. దాని గర్వాన్ని అణిచేందుకు గాలి బలంగా వీచి దూరంగా ఎక్కడికో తీసుకుపోయింది.

* * *

"అన్నపూర్ణా .... అన్నపూర్ణా!" తలుపు తట్టాడు ప్రకాశరావు.

తలుపు తెరుచుకుంది. ప్రకాశరావు ఒక్కసారిగ ఆశ్చర్యపోయాడు. ఎదురుగా తన కూతురు ఉష.

"నువ్వా తల్లీ! ఎప్పు డొచ్చావమ్మా? అల్లుడు రాలేదా? అందరూ కులాసాగా వున్నారా తల్లీ?" ఆనందాశ్చర్యాలతో ప్రశ్నల వర్షం కురిపించాడు.

"నాన్నా!"అంటూ తండ్రి గుండెలమీద తలవాల్చి బావురుమంది.

ప్రకాశరావు అయోమయస్థితిలో పడ్డాడు.

"అమ్మా ఉషా! ఏం జరిగిందమ్మా? నువ్వలా బాధపడుతుంటే చూడ్లేను తల్లీ! అసలేం జరిగిందో చెప్పమ్మా!" కూతుర్ని సముదాయిస్తూ అడిగాడు.

"కట్నం పూర్తిగా యిచ్చేవరకు వాళ్ళ గడప తొక్కవద్దని వెళ్ళగొట్టారు నాన్నా!" వెక్కి వెక్కి ఏడుస్తూ చెప్పింది.

ఆ మాట విన్నాక కూతురి ముఖంలోకి సూటిగా చూడ్లేకపోయాడు. దోషిలా తల వంచుకొనివచ్చి మడతకుర్చీలో కూలబడ్డాడు. నుదుటిమీద చెయ్యి వేసుకున్నాడు. దెబ్బ తగిలినచోట మంటపుట్టింది.

"అసలు నాకు పెళ్ళెందుకు చేశావు నాన్నా? అన్నయ్యల్లా నన్ను చదివించక పోయావా? అవున్లే,ఆడపిల్లంటే తల్లిదండ్రులకి గుండెమీద కుంపటి. అది వదిలించుకోవటమే మీకు కావాలి. అక్కడ నేను ఎంత నరకయాతన అనుభవిస్తున్నానో మీకేం అక్ఖర్లేదు, వాళ్ళు రోజూ నన్ను పెట్టే బాధలు ఎలా భరిస్తున్నానో మీకనవసరం. అంతేగా..." వెక్కి వెక్కి ఏడుస్తూ పక్కగదిలోకి వెళ్ళి తలగడతో మొహం దాచుకొని కుమిలిపోతుంది.

ప్రకాశరావు శూన్యంలోకి చూస్తూ ఏదో

ఆలోచిస్తున్నాడు. కూతురు నిష్ఠూరంగా మాట్లాడినందుకు ప్రకాశరావు బాధపడ్డేదు. నిజమే. యధార్థం. అది తను అసమర్థుడు. తన అసమర్థతని పరోక్షంగా చెప్పింది. హుఁ.... కొడుకులైతే ఏమిటి? కూతురైతే ఏమిటి? చివరకు ఎవరికి వారే —

గుడికి వెళ్ళిన అన్నపూర్ణ గుమ్మంలో అడుగు పెడుతూనే ఆనందంతో "ఎంతసేపైందండి వచ్చి? పెద్దవాడు ఎలా ఉన్నాడు? కోడలు ఆరోగ్యంగా ఉందా? పిల్లలు కులాసాగా ఉన్నరా? రఘు బాగున్నాడా?" ప్రశ్నల పరంపర వెల్లువలా ప్రవహించింది.

"..............."

"మాట్లాడరేమండి? మన పరిస్థితి అంతా చెప్పారా? ఏమన్నారు? ఏంతిచ్చారు?"

"హుఁ... హుఁ... హుఁ... అన్నపూర్ణ? ఈ మనిషిమన్నాడు చూశావా! అనవసరంగా అర్థంకాని మమతల్ని పెంచుకొని బాధపడే బదులు వాటిని త్రెంచుకుంటే హాయిగా ఉంటాడేమో!

"ఏమిటండి? వింతగా మాట్లాడుతున్నారు" అయోమయంగా అడిగింది.

"బాధల్ని బలవంతాన అణుచుకునే టప్పుడు మనిషి వింతగానే మాట్లాడ్తాడు"

"అసలేంజరిగిందండి?"

ఏం జరుగుతుంది అన్నపూర్ణా! పెద్దవాడు - వాడి పరిధిలోనే ప్రేమను పంచియిచ్చాడు. కానీరఘు - పెంచి పెద్ద చేసినందుకు మన ఋణం తీర్చుకున్నాడు. శాశ్వతంగా తీర్చేసాడు. వాడిచ్చింది భద్రంగా ఆ సంచిలో దాచాను.

"నిజంగానా! నే చెప్ప లేదటండి. కన్న కొడుకులు దూరంగా ఉన్నంత మాత్రాన మమత లెక్కడికి పోతాయని. అయితే నా పూజలు ఫలించాయి. దేముడు నా మొరాలకించాడు." అంటూ సంచి తెరచి చూచింది. కండువా బయిటికి తీసింది దాన్నిండా వున్న రక్తపు మరకల్ని చూచి ఆశ్చర్య పోయింది.

"పెద్దవాడు రక్తాన్ని ధారపోసి సంసారాన్ని యీదుతున్నాడు. వీడు ఎదుటి వాళ్ళ రక్తాన్ని పిండి మేడలు కట్టిస్తున్నాడు. చివరికన్న తండ్రి రక్తమే కావల్సివచ్చిందే వాడికి.... అబ్బా!" నుదురు పుచ్చుకున్నాడు.

"అయ్యోయ్యో! నేను చూడనే లేదు. నుదుటికి ఎంత పెద్ద దెబ్బ తగిలింది" అన్నపూర్ణ హృదయం అల్లాడి పోయింది. గబగబా పసుపు తీసుకొచ్చి అద్దింది. "నేనెంత పాపిష్టిదాన్ని. మిమ్మల్ని బలవంతంగా నేనే పంపాను. కన్నకొడుకు యింత కసాయివాడవుతాడని వూహించలేక పోయాను. నన్ను క్షమించండి."

భర్తకు జరిగిన అవమానానికి అన్నపూర్ణ హృదయం భగ్గుమని మండి పోతుంది. మాతృత్వాన్ని చంపుకొని" అసలు మనకు కొడుకులే పుట్టలేదను కుందాం" అంది.

ప్రకాశరావు నవ్వాడు. ఆ నవ్వు లో ప్రకాశంలేదు.

"మనిషి అల అనుకుందా మనుకున్న మనసు ఒప్పుకోదే పిచ్చిదానా" నిట్టూర్చాడు.

"ఈ సమస్యలకొకదారి వెతకాలి. మమతల నదిలో విధికి ఎదురీది ఎలాగైనా ఒడ్డుకు చేరాలి. ఎలా? ఏం చెయ్యనో? ఏం చేయగలను? భగవాన్ సామాన్యుడి జీవితంలో సమస్యల్ని సృష్టించి సరిసమా

## పులుగుకు పిలుపు

నింగినెగిరే
ఓ పక్షుల్లారా!
మీలో మీకు
కక్షలు లేవు
ఏమి తెలియని
జీవులు మీరు
ఒక్కసారి భువికి
దిగివస్తిరో మేము
నేర్పుతాము మీకు
సరిక్రొత్త వింతలు
మోసం, ద్వేషం
రుచిచూపించి
స్వార్థమన్నది
మీ మేనుకు పూసి
తృప్తియన్నది
లేమిగ చేసి
మానవరీతిగ
తయారుచేసి
మీలోలేని
కాంతిని తెచ్చి
క్రొత్తరికార్డును
సృష్టిస్తాము.
కావాలంటే
ఓ పులుగుల్లారా!
ఈ ఇలపైమీరు
వాలి చూడండి
మీలోలేనివి
నేర్చుకు పొండి
పాపం తెలియని
పులుగులు మీరు

— పొక్కులూరి సుబ్బారావు

నాడటం నీకు వినోదమా! ... హుఁ ... ఇప్పుడు ఈ పరిస్థితిలో నేనేం చెయ్యాలి?... ఆఁ! .. అవును! .. అంతే! - అలాగే చేస్తాను! అప్పుడీ విషమ సమస్య లన్నీ తొలగిపోతాయి. తరువాత తరువాత ...- అన్నపూర్ణ, నేను? !! ..."

"ఏమిటండి? మీలో మీరే మాట్లాడుకుంటారు?" కంగారుగా అడిగింది అన్నపూర్ణ భర్త పిచ్చిగ తనలో తాను మాట్లాడుకుంటుంటే.

"అన్నపూర్ణా!.. ఇప్పుడే.. లక్ష్మీపతి దగ్గరకి వెళ్ళి వస్తానని" హఠాత్తుగా లేచి భార్య పిలుస్తున్న వినకుండా వడి వడిగా వెళ్ళిపోయాడు.

లక్ష్మీపతికి తనివ్వవల్సిన బాకీ సమస్య తీర్చేశాడు.

యింటికొచ్చి కూతుర్ని వెంటబెట్టుకొని అత్తవారింటికి తీసుకువెళ్ళి ఆ సమస్యా తీర్చేశాడు,

తేలిగ్గా ఊపిరి పీల్చాడు.

ఆ శ్వాసలో నుండి తనకు మిగిలిన బరువు బాధ్యతలు కొట్టుకు పోయాయి.

మనసు రాయి చేసుకున్నాడు.

మమతల్ని త్రెంచుకున్నాడు.

ఆ రోజు సాయంత్రం యింటికొచ్చి "అన్నపూర్ణా! మనం బయల్దేరదాం పద" అన్నాడు.

అంతవరకు అసలు సంగతి అర్థంకాని అన్నపూర్ణ "ఎక్కడికండి" అని అడిగింది అమాయకంగా.

"ఈ విశాల ప్రపంచంలోకి."

"అంటే?"

"పిచ్చిదానా! ఇక నుండి యీ యిల్లు మనదికాదు. లక్ష్మీపతికి అమ్మేసాను. మిగిలిన డబ్బుతో అమ్మాయి తన సుఖాన్ని కొనుక్కుంది. డబ్బే ప్రధానంగా ఎంచుకున్నవాళ్ళు ఇప్పుడు అమ్మాయికి అడుగులకు మడుగు లొత్తుతున్నారు."

"మంచిపని చేశారు. ఈ ఇంటిని నమ్ముకున్నందుకు చివరికి యీ ఇల్లే మనల్ని కాపాడింది. చలనం ఉన్న మనుష్యులకన్న చలనం లేని రాళ్ళే నయం....పదండి."

"బట్టలు తెచ్చుకో."

"ఎందుకండి. మన కేమున్నాయని."

భర్త చెయ్యి పుచ్చుకుంది. నలభై ఏళ్ళ క్రిందట నిండు దంపతులుగా ఆ గుమ్మం దాటి లోనికి వచ్చారు. ఇపుడు మమతల్ని త్రెంచుకొని చివరకు ఎవరికివారే అన్న సత్యాన్ని గుర్తించి పండు దంపతులు గుమ్మం దాటి వెళ్ళిపోతున్నారు. అలా ఏకట్లో....ఎక్కడికో....ఎంత దూరమో ..

ఆ ఇంటికేగాని ప్రాణం వుంటే వెళుతున్న ఆ పండుదంపతుల్ని చూచి గుండెలు పగిలేలా ఎంతగా ఏడ్చేదో!...